NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 224 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

# ఆహారమా.. విషమా?

## హోటళ్లలో నిషేధిత మయొనైజ్, పాడైన పదార్థాల వినియోగం

### అధికారుల కొరతతో అరకొర తనిఖీలు.. జిల్లావ్యాప్తంగా 4 వేల హోటళ్లు ఉన్నాయి

### లైసెన్స్‌లు లేకుండా నిర్వహించేవి మరో 500 వరకు ఉంటాయని అంచనా.



**నిజామాబాద్**

జిల్లాలోని పలు హోటళ్లలో ఆహార పదార్థాల తయారీకి కృత్రిమ సింథటిక్ రంగులు, కుళ్లిన కూరగాయలు వినియోగిస్తున్నారు. ఈగలు, దోమలు ముసిరే అపరిశుభ్ర వాతావరణంలో వంటలు చేస్తున్నారు. నిజామాబాద్ నగరంతో పాటు పట్టణాలకు వచ్చేవారు ఆకలితో భోజనం చేస్తే జేబులు గుల్ల చేసుకోవడంతో పాటు అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే. జిల్లావ్యాప్తంగా 4 వేల హోటళ్లు ఉన్నాయి. లైసెన్స్‌లు లేకుండా నిర్వహించేవి మరో 500 వరకు ఉంటాయని అంచనా. అధికారుల కొరతతో నిరంతర తనిఖీలు చేపట్టడం లేదు. గత జూన్‌లో నగరంలోని పలు ప్రముఖ హోటళ్లను అధికారులు తనిఖీ చేశారు. గడువు తీరిన తినుబండారాలు, ఫంగస్ పట్టిన పదార్థాలు దొరికాయి. ఈ ఏడాది ఇప్పటివరకు 25 కేసులు నమోదు కాగా.. రూ.2.63 లక్షల జరిమానా విధించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. నమూనాల ఫలితాలు వచ్చేందుకు 15-20 రోజులు పడుతోంది. ఫలితంగా నిబంధనలు పట్టించుకోని యజమానుల్లో భయం లేకుండా పోతోంది. జిల్లాలో రెండు పోస్టులకు గాను ఒక్కరే ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఉన్నారు. ముగ్గురు ఒప్పంద ఉద్యోగులు పనిచేస్తున్నారు. తనిఖీల్లో సేకరించే నమూనాలను పరీక్షించేందుకు నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలకు కలిపి ఒక్కటే సంచార ల్యాబ్ ఉంది. ఇది ఎప్పుడు ఎక్కడ ఉంటుందో తెలియడం లేదు. గతేడాది నుంచి ఇంధన ఖర్చులు ప్రభుత్వం నుంచి విడుదల కావట్లేదు. పచ్చిగుడ్డుతో తయారయ్యే సాస్ (మయొనైజ్)ను రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిషేధించింది. దీన్ని తినేవారికి ఫుడ్ పాయిజన్ కావడం, సాల్మొనెల్లా అనే బ్యాక్టీరియా ఉండడంతో ఆహార భద్రత అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

## క్యాసంపల్లి గ్రామంలో గణేష్ మండలి సభ్యులతో

# పోలీసుల సమన్వయ సమావేశం

### శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

### రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, ఎస్సై రంజిత్ సూచన




**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు గణేష్ మండలి సభ్యులు, నిర్వాహకులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్ గౌడ్, ఎస్సై రంజిత్ ముఖ్య అతిథులుగా హాజరై గణేష్ మండలి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటు, - మిగతా 2లో

# తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు

# మల్లు స్వరాజ్యం

### తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా...!

### జె.జె.సి.పి.బాబూరావు రీసెర్చ్ స్కాలర్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 10 (ప్రజాజ్యోతి)**

నిజాం నిరంకుశత్వానికి, దొరల దాష్టీకాలకు మరియు భూస్వాముల ఆగడాలను వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం 1946 నుండి 1951 వరకు కొనసాగిన 'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం' ప్రపంచ చరిత్రలోనే ప్రముఖ స్థానాన్ని - మిగతా 2లో

## మహిళా సంఘాల అభివృద్ధికి మరో ముందడుగు



(తిమ్మక్ పల్లి) గర్గుల్ గ్రామంలో రూ.10 లక్షలతో మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

వి.బి.జి. రామ్ జి నిధులతో నిర్మాణ పనులకు శ్రీకారం

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు నివాళ్ళు



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** సాయుధ పోరాట యోధురాలు, బీసీల నిప్పు కణిక, ధీశాలి చాకలీ ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా వినాయక నగర్ లోని హనుమాన్ జంక్షన్ లో గల వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బిసి సంక్షేమ సంఘం నాయకులు గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. బీసీలు తిరగబడితే దేన్నైనా సాధించవచ్చని ఐలమ్మ చరిత్రే నిదర్శనమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నరాల సుధాకర్ అన్నారు. ఇప్పటికైనా బీసీలు మేలుకొని తమను తాము పరిపాలించుకోవాలని, ఆ రోజు దేశ్ముఖ్ లను, రజాకార్లకు పరిగెత్తించిన ఐలమ్మ యొక్క తెగింపును వారసత్వంగా బీసీలు ఎంచుకుని ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చారు. ఒక్క వీరనారి కొన్ని వేల ఎకరాల భూమిని ప్రజలకు చెందే విధంగా చూడడం ఒక గొప్ప విషయమని, తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవ డమే కాకుండా వేల మందికి భూమి చెందే విధంగా చూసిన నాయకురాలు గొప్ప ధీశాలి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె చివరి శ్వాస వరకు కూడా బడుగు బలహీన వర్గాల కొరకు శ్రమించిందని, ఆమె బాటలో పయనించి బీసీలు తమ హక్కులను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, కరిపే రవిందర్, కొయ్యడ శంకర్ బగ్గలి అజయ్,శ్రీలత, కొట్టూర్ చంద్రకాంత్, రేఖ, దేశాయి గంగాధర్ సురేందర్ గూపనపల్లి, శంకర్, సాయిలు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారేగాం తండాలో పర్యావరణ పరిరక్షణపై రైతులతో సమావేశం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** చందూర్ మండలం కారేగాం తండాలో పృథ్వీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై రైతులతో గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు రైతులకు వివరించారు. చెట్లు నరకడం చేయకూడదు, అక్రమంగా అటవీ భూమిని కబ్జా చేయకూడదు అలాంటి వారి మీద చట్టం ప్రకారం కటినంగా శిక్ష విధించడం జరుగుతుందని అటవి అదికారులు హెచ్చరించారు. భూమి, నీరు, గాలి కాలుష్యాన్ని నివారించడం, ప్రకృతి వనరులను పరిరక్షించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణలో రైతులు భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ వీరసింగ్, గ్రామ సర్పంచ్ డా. రామావత్ లాల్ సింగ్, పుండలిక్ --- ఎఫ్ఆర్ఓ, రాజు --- ఎఫ్ఎస్ఓ, జాదవ్ కోటేశ్ --- ఎఫ్ఎస్ఓ, ముంతాజ్, ఉప సర్పంచ్ తారాచంద్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ఈ నెల 11న పులాంగ్ చౌరస్తాలోని గల అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్మదీక్ష కార్యక్రమం చేపడుతున్నామని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ తెలిపారు. గురువారం నగరంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు బీసీలను మోసం చేసే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని, నయవంచను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా, కేంద్రాల్లో.... "బీసీల ధర్మ పోరాట దీక్ష" చేపట్టనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 1-5- 2025 న నిర్ణయం తీసుకొని ప్రకటించిందని, కానీ ఇప్పుడు కులగణన శాస్త్రీయమైన పద్ధతిలో చేయకుండా, ఓబీసీ కుటుంబాలను లెక్కించకుండా, బీసీ కాలం లేకుండా, ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ లేకుండా బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు. రెండవసారి అప్పుడే జాతీయ జన గణన ఆగస్టు 17వ తేదీ నుండి ప్రారంభం మొదలుపెట్టిందన్నారు. కావున ఈ ధర్మ పోరాట దీక్షలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వానికి బీసీల న్యాయమైన డిమాండ్ ను వినిపించాలని, కేంద్ర ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, కొయ్యాడ శంకర్, శ్రీలత, కొట్టూర్ చంద్రకాంత్, సాయి, బసవ, రేఖ, దేశాయి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో జరిగే కేజీబీవీ మహాధర్నా ను జయప్రదం చేయండి.



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలోని కేజీబీవీ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్ల వేతనాల పెంపు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) ఆధ్వర్యంలో ఈనెల 11న హైదరాబాద్ లో ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ప్రచార కరపత్రాలను మాక్లూర్ కేజీబీవీలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్ల పట్ల ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి కేజీబీవీ సిబ్బంది వేతనాలను సమీక్షించాలన్నారు. ఏళ్లుగా వీరికి వేతనాలు పెరగలేదని, పైగా పని భారం పెరిగిందన్నారు. సమస్యలు పరిష్కరించమని విన్నవిస్తే, అదనంగా నైట్ డ్యూటీలు వేశారని ఆరోపించారు. కేజీబీవీ ల పట్ల గత ప్రభుత్వం కంటే కక్షపూరితంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్లుగా అధికారులను ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులను కలిసి విన్నవిస్తూనే ఉన్నామని, ఇక పోరాటం తప్ప మరోమార్గం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రకటించిన కనీస వేతనాలనైనా తక్షణమే అమలు చేయాలన్నారు. అకౌంటెంట్, వర్కర్లకు నిబంధనలకు, జాబ్ చార్ట్ కు భిన్నంగా ఇటీవల కేటాయించిన నైట్ డ్యూటీలను రద్దు చేయాలన్నారు. వారానికి ఒకరోజు సెలవు చొప్పున వర్కర్లకు వీక్లీఆఫ్ అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులు భర్తీచేసి పనిభారం తగ్గించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో అర్హతలు ఉన్న నాన్ టీచింగ్ సిబ్బందికి వెయిటేజీ ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ వయసును 65 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేసి ఉద్యోగ, ఆరోగ్యభద్రత కల్పించాలన్నారు. రేపు హైదరాబాద్ ఇందిరాపార్క్ లో జరిగే మహాధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని కేజీబీవీల నాన్ టీచింగ్, వర్కర్లు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుమలత, కేజీబీవీ సిబ్బంది కావ్య, పద్మ, ప్రేమ, లక్ష్మి, వాసుకి, భారతి, సంతోషి, గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 10** ఇందల్వాయి: మండల కేంద్రంలోని సిర్నాపల్లి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, రజక సంఘం నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ ఒక గొప్ప యోధురాలని, ఆమె చేసిన త్యాగం మరువలేనిదని కొనియాడారు. తెలంగాణలో ప్రజల హక్కుల కోసం, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. వీరనారి ఐలమ్మ ధైర్యసాహసాలు, త్యాగస్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆమె చేసిన పోరాటాన్ని, త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 10** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బాల్కొండ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ముప్కాల్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా మర్రిచెట్టు దేవస్థానం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ముప్కాల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్, జిల్లా సీనియర్ నాయకుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ముస్కు నర్సయ్య, కార్యకర్తలు బి.లింగం, దినేష్, శ్రీనివాస్ గౌడ్, విక్రమ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలాల అమావాస్య



**రెంజల్,(ప్రజా జ్యోతి):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గురువారం ఏడ్ల పోలాల అమావాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతులకు అండగా నిలిచే ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి,పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి నూతన వస్త్రాలుపూలతో అందంగా అలంకరించి డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగింపుగా వేళ్లి అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, పంటలు బాగా పండాలని,పాడి పశువులు,ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లచ్చావార్ సుహాసినినితిన్,గ్రామ కమిటీ అధ్యక్షులుకంఠం గంగారాం,గ్రామ పెద్దలు నందకుమార్, సాయిలు,రాజు,ప్రేమ్ కుమార్, మధు, గంగాధర్,శంకర్, గోవింద్,రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు సహకరించండి.. ఎస్ హెచ్ ఓ సందీప్




**ధర్పల్లి (ప్రజా జ్యోతి సెప్టెంబర్) 10** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్ హెచ్ ఓ సందీప్ కోరారు పద్మశాలి కమ్యూనిటీ హాల్స్ లో గురువారం రోజు గణేష్ మండప నిర్వాహకులతో పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ మాట్లాడుతు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా నిర్వాహకులకు సూచించారు షాక్ సర్క్యూటివ్ అగ్నిప్రమాదం వంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా పలు సూచనలు చేశారు మండపాల వద్ద పర్యవేక్షణ కోసం అనుభవజ్ఞులైన వాలంటీర్లను నియమించుకోవాలని సూచించారు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు శాంతి కమిటీల ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వరుస క్రమంలో గణేష్ నిమగ్నం జరపాలని సూచించారు లౌడిస్పీకర్ల విషయంలో సమయపాలన శబ్ద నియంత్రణ పాటించాలని సూచించారు నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు శాంతి భద్రతల విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## శంకర్ భవన్ పాఠశాలలో విద్యార్థుల నుండి జరిమానాల వసూళ్లపై విచారణ చేపట్టాలి



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ నగరంలోని కోటగల్లిలోని శంకర్ భవన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా పీఈటి, హెచ్ఎం లు డబ్బుల వసూళ్లు చేస్తున్నారనీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్ యు నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సురేష్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యు నగర సహాయ కార్యదర్శి ఆల్గోట్ సృజన్ మాట్లాడుతూ కోటగల్లిలోని శంకర్ భవన్ పాఠశాలలో విద్యార్థుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా వివిధ రకాల జరిమానాలు, ఫీజులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. యూనిఫాం ధరించకుండా వచ్చిన విద్యార్థుల నుంచి రూ.10, రెండు జడలు వేసుకోకుండా వచ్చిన బాలికల నుంచి రూ.20 చొప్పున జరిమానాలు వసూలు చేస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని పేర్కొన్నారు. పాఠశాలలో క్రమశిక్షణ ఉండాలి, విద్యార్థులు యూనిఫాం ధరించడం, పాఠశాల నిబంధనలను పాటించడం వంటి విషయాల్లో అవగాహన కల్పించడంలో తప్పులేదని, అయితే క్రమశిక్షణ పేరుతో విద్యార్థులపై బలవంతం చేయడం, ఆర్థిక జరిమానాలు విధించడం మాత్రం సమంజసం కాదన్నారు. చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారని, యూనిఫాం కొనడానికి కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలు ఉన్నప్పుడు, యూనిఫాం ధరించలేదనే కారణంతో జరిమానా ఎలా చెల్లించగలరని ప్రశ్నించారు. విద్యార్థుల కుటుంబ ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా వారిపై ఒత్తిడి చేయడం సరికాదన్నారు. విద్యార్థుల హక్కులను పరిరక్షిస్తూ, వారికి భయరహితమైన, ఆహ్లాదకరమైన , నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని, సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. విద్యార్థులపై ఆర్థిక భారం మోపే విధానాలను నిలిపివేసి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు నాయకులు నితిన్, శ్రీశాంత్,రంజిత్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రామావత్ లాల్‌సింగ్‌కు ఘన సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** చందూర్ మండలం కారేగాం తండా సర్పంచ్ డాక్టర్ రామావత్ లాల్‌సింగ్ పి. హెచ్.డి డాక్టరేట్ పొందడంతో మండల కేంద్రంలో మాజీ డిసిసిబి అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి లాల్‌సింగ్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుంచి కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి డాక్టరేట్ సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కడాక్టర్ కూనిపూర్ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ సాయి రెడ్డి, చందూర్ సొసైటీ చైర్మన్ అశోక్, సర్పంచులు రవి, ఉమారాణి, సంజీవ్, కృష్ణ, రవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ లు డాక్టర్ రామావత్ లాల్‌సింగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# డిచ్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెంటనే నూతన సొంత భవనం నిర్మించాలి

## పీడీఎస్ యు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** డిచ్ పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెంటనే నూతన సొంత భవనం నిర్మించి, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్ యు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ భుజంగ రావుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యు జిల్లా నాయకులు ఎం. మున్నా కుమార్, తెలంగాణ యూనివర్సిటీ నాయకులు సంజయ్ మాట్లాడుతూ డిచ్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు సరైన మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు పరిమిత సౌకర్యాల మధ్య విద్యను అభ్యసించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం ఉన్న తరగతి గదులు అధ్వానస్థితిలో ఉన్నాయని, వర్షం వచ్చినప్పుడు పైకప్పు నుంచి నీరు కారడంతో పాటు రేకులు పగిలి ఉండటంతో వర్షపు నీరు తరగతి గదుల్లోకి వస్తోందన్నారు. విద్యుత్ సమస్యలు, చెత్తాచెదారం పేరుకుపోవడం వంటి సమస్యలు కూడా ఉన్నాయని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయోగశాలలు, సరైన తరగతి గదులు, ఫర్నిచర్ తదితర కనీస మౌలిక సదుపాయాలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని పేర్కొన్నారు. కళాశాలకు నూతన సొంత భవనం నిర్మాణానికి అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేసి




నిర్మాణ పనులు ప్రారంభించాలని, అప్పటివరకు ప్రస్తుత తరగతి గదులకు తక్షణ మరమ్మతులు చేపట్టి విద్యార్థుల భద్రతను కాపాడాలని కోరారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి తక్షణమే స్పందించి, డిచ్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించేలా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి తీసుకువచ్చి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి డిచ్పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన సొంత భవనం నిర్మాణ ప్రక్రియను ప్రారంభించకపోతే పీడీఎస్ యు ఆధ్వర్యంలో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు జిల్లా నాయకులు సృజన్, శ్రీశాంత్, అరవింద్, నితిన్,జీవన్,రాజు, రాజేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకుర్తి గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి వెల్లడి.
...కందకుర్తి, పుష్కర ఘాట్ల వద్ద అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
.....పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

**రెంజల్,(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 10 :** కందుకుర్తి గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరిగే గోదావరి పుష్కరాల సందర్భంగా పుణ్య స్నానాల కోసం జిల్లాలోని వివిధ పుష్కర క్షేత్రాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ల వద్ద సదుపాయాల కల్పన కోసం అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. త్రివేణి సంగమ ప్రాంతం అయిన రెంజల్ మండలం కందకుర్తి వద్ద, గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులకు గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ భవేష్ మిశ్రా శంకుస్థాపనలు చేశారు. కందకుర్తి వద్ద నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో రూ. 6.05 కోట్ల అంచనా వ్యయంతో పుష్కర ఘాట్ నిర్మాణానికి,ఆలయ అభివృద్ధి పనులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో అట్టహాసంగా





నిర్వహించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. ఒక్క కందకుర్తి పుష్కర క్షేత్రం వద్దనే అన్ని శాఖల పనులను కలుపుకుని సుమారు 30 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామని వివరించారు. భక్తుల రాకపోకలు, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, దుస్తులు మార్చుకునే గదులు తదితర సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా, సురక్షితమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాగా, పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పుణ్య స్నానాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకెళ్లాలని అన్నారు. వీరి వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, బోధన్ ఆర్డీఓ విజయ కుమారి, తహసీల్దార్లు శ్రవణ్ కుమార్, ఎంపీడీఓ వారణాసి కమలాకర్, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మోబిన్ ఖాన్,ప్రజాప్రతినిధులు,మండల నాయకులు జావిదోద్దిన్, సాయి రెడ్డి, సాయిబాబా గౌడ్,సురేందర్ గౌడ్,లచ్చావార్ నితిన్, బాబు, రాజు, కార్తీక్ యాదవ్, శ్రీకాంత్,ఆయా గ్రామాల సర్పచులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ కు బిజెపి బోధన్ పట్టణ శాఖ వినతి....



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 10..** భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ ఆధ్వర్యంలో రానున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా పట్టణ పరిధిలోని 38 వార్డులలో శానిటేషన్, దెబ్బతిన్న రోడ్ ల మరమ్మత్తు, గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు జరిగినపుడు మంచినీటి వ్యవస్థ ఇస్తారాకులు తొలగించడం మరియు బోధన్, శక్కర్ నగర్, జూనియర్ కాలేజ్ బావి, పసుపు వాగు వద్ద నిమజ్జన సమయంలో ఇబ్బందుల ఎదురుకాకుండా క్రేన్ ల ఏర్పాటు, బైపాస్ ప్రాంతంలో లైట్ల ఏర్పాటు రథలు వెళ్లే దారిలో ప్రమాదకరమైన వైర్లని తొలగించి గణేష్ మండపాల దగ్గర శుభ్రతగా ఊడ్చి ముగ్గులు వేయడం జూనియర్ కళాశాల వద్ద ఉన్న బావి చుట్టూ ఫెన్సింగ్ మరియు ఇనుప జాలి ఏర్పాటు గురించి బోధన్ మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీపట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, మాజీ కౌన్సిలర్లు గొడుగు ధర్మపురి,మాసిని వినోద్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, నాయకులు హన్మండ్లు చారి, పెరక వెంకటేష్, దీజీవీ పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, నాయకులు కలిగోట కృష్ణ,గడ్డం శ్రీనివాస్, దుర్గా ప్రసాద్, బొడ్డు సురేష్, హరి, రవికుమార్ , అనీల్,పడాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దళిత స్పీకర్ ను దూషించిన బీఆర్ఎస్ నేతలకు బోధన్ ఎన్ఎస్‌యుఐ యూత్ కాంగ్రెస్ స్ట్రాంగ్ వార్నింగ్!



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్ సెప్టెంబర్ 10...** బోధన్ పట్టణంలో యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నేతలు తాతా మధు నోటిని ఫీనాయిల్ తో శుద్ధి తెలంగాణ తల్లి ముద్దుబిడ్డ, దళిత బిడ్డ, రాష్ట్ర శాసనసభాపతి గౌరవనీయులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకులు తాతా మధు, హరీష్ రావు, కేటీఆర్ ల తీరును ఎన్ స్ యు ఐ మరియు యూత్ కాంగ్రెస్ బోధన్ శాఖ తీవ్రంగా ఖండిస్తోంది. వారి నోటి దురుసును నిరసిస్తూ ఈ రోజు బోధన్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీ ర్ స్ నాయకుల నోటిని ఫినాయిల్ తో కడిగి వినూత్న రీతిలో నిరసన తెలపడం జరిగింది. అనంతరం అవమానానికి గురైన దళిత సమాజానికి ప్రతీకగా, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని పాలతో కడిగి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. లిఇది ఒక దళిత బిడ్డకు జరిగిన అవమానం కాదు, 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి జరిగిన అవమానం. ఆత్మగౌరవ పోరాటంతో తెచ్చుకున్న తెలంగాణలో దళితులను అవమానిస్తే ఎన్ స్ యు ఐ యూత్ కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదు. బీ ర్ స్ నాయకులు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం అధ్యక్షులు అనిల్ కుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాగ్నేశ్, ఎడపల్లి, సాలూర మండల అధ్యక్షులు రంజిత్, ప్రకాశ్ ,ఏసీ సెల్ విట్టల్ మధు,నాయకులు, శ్రవణ్ అంబెల్లి గంగాధర్. తలారి నవీన్. ప్రసాద్.కౌన్సిలర్ రాము కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిరికొండలో దళిత జేఏసీ నాయకులనిరసన ర్యాలీ

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై వ్యాఖ్యలను ఖండించిన నాయకులు





**నిజామాబాద్ రూరల్ :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై శాసనమండలి సభ్యుడు తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం సిరికొండ మండల కేంద్రంలో దళిత జేఏసీ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి తెలంగాణ చౌరస్తా వరకు నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివచ్చి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దళిత జేఏసీ నాయకులు నక్క రాజేందర్, రావూట్ల రమేష్, నక్క రాజేశ్వర్ మొట్టల రాము,చిట్యాల రవి శంకర్ లు మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్‌పై చిత్తశుద్ధి లేని వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించదగినదన్నారు. వ్యాఖ్యలు చేసిన బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డప్పులతో కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడి పిలుపులో భాగంగా అక్కడికి వెళ్లిన దళిత సోదరులు తిరిగి వెళ్లిన అనంతరం... “దళితులు రావడం వల్ల ఈ ప్రాంతం మైలపడిందంటూ” పసుపు నీళు చల్లి దళిత సమాజాన్ని అవమానించారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు లేకుండా మీరు బ్రతకలేరనే విషయాన్నీ మరచి పోయారా అంటూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించి, పసుపు నీళ్లు చల్లిన బాధ్యులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు పట్టుబట్టారు.

?సమాజంలో ఇంకా ఇలాంటి వివక్షాపూరిత చర్యలకు పాల్పడటం సరికాదని, బాధ్యులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని దళిత జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏడ్ల పోలాల అమావాస్య



**నవీపేట్: (ప్రజా జ్యోతి)** మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో గురువారం ఏడ్ల పోలాల అమావాస్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతులకు అండగా నిలిచే ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి,పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా రైతులు తమ ఎద్దులను ప్రత్యేకంగా అలంకరించి నూతన వస్త్రాలుపూలతో అందంగా అలంకరించి డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగింపుగా వేళ్లి అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, పంటలు బాగా పండాలని,పాడి పశువులు,ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆర్మూర్ లావణ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్, బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాన్లు గ్రామ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా మధు యాష్కీ గౌడ్ ఎంపిక అభినందనీయం

మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి
నూతన బాధ్యతలపై శుభాకాంక్షలు న. న. ఎమ్మెల్యే
పూల మొక్క అందజేసి, శాలువాతో సత్కారం

**సిరికొండ ప్రత్యేక జ్యోతి** హైదరాబాద్‌లో గురువారం ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా ఎంపికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్మన్‌గా మధు యాష్కీ గౌడ్ ఎంపికైనందుకు ఎమ్మెల్యే భూపతి రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూల మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న నిపుణులు, మేధావులు, వృత్తి నిపుణులను కాంగ్రెస్ పార్టీతో మరింతగా అనుసంధానం చేయడంలో ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి, పాలన, ఆర్థిక మరియు సామాజిక అంశాలపై నిపుణుల సూచనలు, సలహాలను విధాన రూపకల్పనలో భాగస్వామ్యం చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. మధు యాష్కీ గౌడ్‌కు జాతీయ స్థాయిలో లభించిన ఈ బాధ్యత కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్రానికి కూడా గర్వకారణమని భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఆయన అనుభవం, నాయకత్వ సామర్థ్యం, ప్రజా సమస్యలపై అవగాహనను ఉపయోగించుకుని ప్రొఫెషనల్స్ కాంగ్రెస్‌ను మర బలోపేతం చేస్తారని

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

**మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్**




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో ఒక గొప్ప మహిళా యోధురాలు అని కొనియాడారు. సాధారణ కుటుంబంలో పుట్టిన ఆమె, అన్యాయం, అణచివేతకు తలవంచకుండా తన హక్కుల కోసం ధైర్యంగా పోరాడారని అన్నారు. భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆమె చూపిన పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వ్యక్తి కోసం జరిగినది కాదు, అది ఆత్మగౌరవం కోసం, రైతుల హక్కుల కోసం, మహిళల గౌరవం కోసం, సామాజిక న్యాయం కోసం జరిగిన మహోన్నత పోరాటం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు అయ్యన్న సాయి ప్రసాద్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్, ఎల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ఎల్లారెడ్డి రజక సంఘం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీయ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడీఓసీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా ఐలమ్మ చూపిన ధైర్యం, పట్టుదల, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అనంతరం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని చాటిచెప్పేలా కళాజాత బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ రవితేజ, టీఎన్జీవో అధ్యక్షుడు నారాల వెంకట్ రెడ్డి, డీబీసీడీఓ నర్సయ్య, ఏబీసీడీఓ చక్రధర్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, సాప శివరాములు, రజక సంఘం నాయకులు రాజయ్య, శ్రీకాంత్, మహేష్, బీసీ నాయకులు బతిని నఫా భూషణ్, ఎల్లయ్య, ఎంబీసీ నాయకులు నాగరాజు, శ్రీనివాస్, విజయ్ కుమార్, అశ్వక్, శాంతయ్య, స్వామి, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం అవగాహన



**కామారెడ్డి ప్రతినిధి రామ్మూర్తి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం అవగాహన కార్యక్రమం, సెప్టెంబర్ 10న నిర్వహించే ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా రామారెడ్డి కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. సురేష్ ముత్యపు, మెడికల్ ఆఫీసర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి మాట్లాడు తూ..! విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని, కష్ట సమయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకో కుండా తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలతో తమ సమస్యలను పంచుకోవాలని సూచించారు. "ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు -- ప్రతి జీవితానికి విలువ ఉంది. సహాయం కోరడం బలహీనత కాదు." అని విద్యార్థులకు అవగాహన కల్పించారు.

**హెచ్ పి వి టీకా కార్యక్రమం...!**

అదే సందర్భంగా పాఠశాలలో టీకా కార్యక్రమం కూడా నిర్వహించారు. టీకా వల్ల కలిగే ప్రయోజనాలు, మహిళల్లో భవిష్యత్తులో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో దాని ప్రాముఖ్యత పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అర్హత కలిగిన బాలికలకు టీకాను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది. మరియు హాస్టల్ సిబ్బంది. ఏఎన్ఎం రాజిత పాల్గొన్నారు.

# పొలాల అమావాస్యకు పల్లె పండుగ శోభ

**బసవన్నలకు ప్రత్యేక పూజలు.. సంప్రదాయబద్ధంగా వేడుకలు**






**జుక్కల్, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** జుక్కల్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పొలాల అమావాస్య పండుగను రైతులు, గ్రామీణ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పల్లె సంప్రదాయాలు, వ్యవసాయ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది. పొలాల అమావాస్య సందర్భంగా రైతులు తమ వ్యవసాయానికి అండగా నిలిచే బసవన్నలను ప్రత్యేకంగా అలంకరించి పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఉదయాన్నే బసవన్నలను గ్రామంలోని ఊర చెరువుకు తీసుకెళ్లి స్నానం చేయించి, అనంతరం బెల్లం, తొక్కుడి పానకం, మంచి నూనె తదితర సంప్రదాయ పద్ధతుల్లో ఆచారాలను నిర్వహించారు. అనంతరం బసవన్నలను రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేసి, మెడలో గంటలు, తలకు బాసింగాలు కట్టి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. గ్రామంలోని హనుమాన్ మందిరం చుట్టూ బసవన్నలను తిప్పి ప్రత్యేక పూజలు నిర్వహించి, తిరిగి ఇంటికి తీసుకెళ్లారు. ఇళ్ల వద్ద బసవన్నలకు, గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పెళ్లి వేడుకను సంప్రదాయబద్ధంగా జరిపారు. పంటలు సమృద్ధిగా పండాలని, రైతు కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని గ్రామస్తులు ప్రార్థించారు. పొలాల అమావాస్య సందర్భంగా గ్రామాల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. రైతు జీవన విధానానికి, పశుసంపదకు ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే ఈ సంప్రదాయ పండుగను గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తరతరాలుగా కొనసాగిస్తున్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ అవుట్‌రీచ్ క్యాంపెయిన్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా ఐడీఓసీ కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం ప్రధానమంత్రి విశ్వకర్మ అవుట్‌రీచ్ క్యాంపెయిన్ ఘనంగా నిర్వహించారు. చేతివృత్తిదారులకు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా అందుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారికి రుణ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 150 మందికి పైగా చేతివృత్తిదారులు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద అందుతున్న ఆర్థిక సహాయం, రుణ సౌకర్యాలు, నైపుణ్య శిక్షణ, పరికరాల కొనుగోలుకు సహాయం, మార్కెటింగ్ తదితర ప్రయోజనాలపై చేతివృత్తిదారులకు అధికారులు అవగాహన కల్పించారు. క్యాంపులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కెనరా బ్యాంక్ ప్రతినిధులు పాల్గొన్నారు. అర్హులైన చేతివృత్తిదారుల నుంచి ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద రుణ దరఖాస్తులను స్వీకరించి, రుణ ప్రక్రియకు సంబంధించి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలను అందించారు. ఈ కార్యక్రమానికి ఎల్‌డీఎం జె. చంద్రశేఖర్, ఏడీ గుల్షం కుమార్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తులసీదాస్ తదితర అధికారులు హాజరయ్యారు. అలాగే వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు పాల్గొని చేతివృత్తిదారులతో మాట్లాడి, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సౌకర్యాలపై వివరించారు. ఎంఎస్ఎంఈ శాఖ, హైదరాబాద్ అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొని చేతివృత్తిదారులకు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలు, ప్రయోజనాలు మరియు దరఖాస్తు ప్రక్రియపై అవసరమైన మార్గదర్శకత్వం అందించారు. ఈ అవుట్‌రీచ్ క్యాంపెయిన్‌కు చేతివృత్తిదారుల నుంచి అపూర్వ స్పందన లభించింది. 150 మందికి పైగా చేతివృత్తిదారులు పాల్గొనడంతో పాటు, వివిధ బ్యాంకుల ద్వారా రుణ దరఖాస్తులను స్వీకరించడం ద్వారా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. చేతివృత్తిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో చేరవేయడంలో ఎంఎస్ఎంఈ శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం, జిల్లా యంత్రాంగం మరియు వివిధ బ్యాంకుల సమన్వయ కృషి కీలకంగా నిలిచింది. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా జిల్లాలోని చేతివృత్తిదారులకు మరింత ప్రయోజనం చేకూరేలా ఇటువంటి అవుట్‌రీచ్ కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.

# క్యాసంపల్లి గ్రామంలో గణేష్ మండలి సభ్యులతో పోలీసుల సమన్వయ సమావేశం

-మొదటిపేజీ తరువాయి

పూజా కార్యక్రమాలు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల సమయంలో పోలీసు శాఖ సూచించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా మండలి సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

ఎస్సై రంజిత్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల నిర్వహణలో యువత ముఖ్యమైన బాధ్యత వహించాలని అన్నారు. గ్రామంలో సోదరభావంతో, పరస్పర సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు లేదా అనుమానాస్పద పరిస్థితులు తలెత్తినట్లయితే వెంటనే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మండపాల వద్ద క్రమశిక్షణ పాటిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.

గ్రామ సర్పంచ్ అడపా శ్యామ్ మాట్లాడుతూ క్యాసంపల్లి గ్రామంలో గణేష్ ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు, గణేష్ మండలి సభ్యులు, యువకులు అందరూ కలిసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో గ్రామ వార్డు సభ్యులు, వివిధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, గణేష్ మండలి సభ్యులు, నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో గణేష్ ఉత్సవాల నిర్వహణ, శాంతిభద్రతలు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.

# బోధన్‌లో వైభవంగా ఎడ్ల పొలాల అమావాస్య వేడుకలు...

**పెద్ద మారుతి మందిరంలో వృషభ కళ్యాణం..**




**ప్రజా జ్యోతి ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్, సెప్టెంబర్ 10:** శ్రావణమాసం చివరి రోజున వచ్చే ఎడ్ల పొలాల అమావాస్యను పురస్కరించుకొని బోధన్ పట్టణంలోని నర్సిరోడ్ షర్బతికేనాల్ వద్ద గల శ్రీ పెద్ద మారుతి మందిరంలో గురువారం వృషభ కళ్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. వ్యవసాయదారులు తమ వ్యవసాయంలో కీలక పాత్ర పోషించే వృషభేశ్వరుడు, నందీశ్వరుడిగా భావించే ఎడ్లను పూజించడం అనాదిగా వస్తున్న ఆచారం, ఆనవాయితీ అని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సంప్రదాయంలో భాగంగా శ్రీ పెద్ద మారుతి మందిరంలో భక్తులు, ఎడ్ల పొలాల అమావాస్య సందర్భంగా ఎడ్లను తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి నందీశ్వరుని యొక్క కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ వాస్తవ్యులు, దేశాయి వంశస్తులు అజయ్ వడియార్ వారి స్వగృహం నుండి, రైతుల గృహాల నుండి వచ్చినటువంటి వృషభాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులతో పూజా కైంకర్యాన్ని సమర్పించి కళ్యాణం జరిపించారు. గుమ్ముల అశోక్ కౌన్సిలర్ దివ్య సంతోష్ కౌన్సిలర్. రాజుల దేవి పవన్ కౌన్సిలర్ ఆలయ కార్యనిర్వహణాధికారి నాయకం రాములు పర్యవేక్షణలో, దేవాలయ అర్చకులు ప్రవీణ్ శర్మ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో వీరశైవ సమాజ్ అధ్యక్షులు శ్రీ చక్రేశ్వర శివాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మణరావు పాటిల్ , జంగం సమాజ అధ్యక్షులు నరసింగప్ప, రేణుక ఎల్లమ్మ దేవాలయం సిబ్బంది, పెద్ద ఎత్తున రైతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మిల్లర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి.



**కోటగిరి, ప్రజా జ్యోతి సెప్టెంబర్, 10 కోటగిరి** ఇంటిగ్రేటెడ్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కోటగిరి లో విలేకరుల సమావేశం నిర్వహించారు. అధ్యక్షుడు శంకర్ పటేల్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో అన్ని రకాల ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకుంటున్నామని తడిసిన, నాణ్యతలేని ధాన్యంతో నూక శాతం పెరిగి మిల్లర్లు నష్టపోతున్నారని తెలిపారు. 67శాతం సీఎంఆర్ ఇవ్వడం సాధ్యం కాదని, బకాయిలు చెల్లింపునకు డిసెంబర్ 31 వరకు గడువు ఇవ్వాలని కోరారు. మిల్లర్లపై వేధింపులు ఆపాలని, గోదాముల కొరతను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, సమస్యలు పరిష్కరించకపోతే మిల్లులకు తాళాలు వేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నిశాంత్ సెట్, ఉపాధ్యక్షులు మహమ్మద్ సిరాజ్, కోశాధికారి అన్సర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తన్వీర్ అహ్మద్, మెంబర్స్ గణేష్ సెట్, జుబేర్, ఇక్బాల్, మహమ్మద్ సోహెల్, అన్వర్, సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వాసు, సునీల్, అక్రం ఖాన్, కరీం అతీక్, లయక్, కృష్ణారెడ్డి, అశ్వక్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు

**84 మంది విద్యార్థులకు సర్పంచ్ ధర్మతేజ చేతుల మీదుగా పంపిణీ**



**బీర్కూర్, ప్రజాజ్యోతి, సెప్టెంబర్ 10:** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో 84 మంది విద్యార్థినీ, విద్యార్థులకు గురువారం ఏకరూప దుస్తులను గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా ఏకరూప దుస్తులు, బూట్లు అందజేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, ఉచిత ఏకరూప దుస్తులు, బూట్లు, విద్యార్థినులకు ఆరోగ్య కిట్లు వంటి పలు సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తోందని చెప్పారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ధర్మతేజ కోరారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు నోరియా రానా, పాఠశాల కమిటీ మహమ్మద్ రియాజ్, కాజా ఖాన్, అబ్దుల్ ఖదీర్, ఇఫ్తార్ ఖాన్, ఆన్సర్, అక్బర్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం

-మొదటిపేజీ తరువాయి



సముపార్జించుకుని నిత్యనూతన చైతన్య స్రవంతిగా వెలుగొందుతూనే ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో 'దున్నేవాడిదే భూమి' అనే నినాదం మార్మోగిపోయింది. 'బాంచెన్ దొరా ... నీ కాళ్లు మొక్కుతా' అన్న పీడిత ప్రజానీకం ఆయుధాలు చేబూని దొరల, భూస్వాముల, పెత్తందారుల అరాచకాలను అంతమొందించారు. వేలాది గ్రామాలు వెట్టి చాకిరి నుండి విముక్తి పొందాయి. పది లక్షల ఎకరాల భూములు పేద ప్రజలకు పంపిణీ చేయబడ్డాయి. కాని ఈ తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది అమరులు కావడం కడు విషాదకరం.తెలంగాణ సాయుధ పోరాటయోధులలో ఒకరుగా నిలిచిన మల్లు స్వరాజ్యం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ( ప్రస్తుత సూర్యాపేట జిల్లా ) తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెం గ్రామంలో వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో భీంరెడ్డి రాంరెడ్డి, చొక్కమ్మ దంపతులకు 1931వ సంవత్సరంలో జన్మించారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో 'స్వరాజ్' అనే నినాదం పట్ల ఆమె తల్లిదండ్రులు ఎంతగానో ప్రభావితులై ఆ స్వరాజ్యోద్యమ కాలాన్ని గుర్తుచేసే విధంగా ఆమెకు 'స్వరాజ్యం' అని పేరు పెట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు.

మల్లు స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో జన్మించిననూ ఆలోచనలు, ఆశయాలు మాత్రం సమ సమాజం వైపుగా పయనింపజేశాయి. ఆమె తన సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి ( బి.ఎన్.రెడ్డి ) అడుగుజాడల్లో నడిచి క్రమంగా ఆమె తెలంగాణ సాయుధ పోరుబాట దిశగా ముందుకు సాగారు.



స్థానిక భూస్వామ్యుల, జమీందారుల నిరంకుశత్వానికి, వెట్టిచాకిరి విధానానికి వ్యతిరేకంగా మరియు రజాకారుల అరాచకాలకు, ఆకృత్యాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం పదమూడేళ్లకే తుపాకీ పట్టి 'తెలంగాణ ఉద్యమానికి సాయుధ దన్ను'గా నిలిచి ఉద్యమించారు.

తెలంగాణ సాయుధ పోరాటంలో భాగంగా మల్లు స్వరాజ్యం మహిళ కమాండర్ గాను ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో ఉద్యమాలు నిర్వహించారు. 1947 లో రజాకార్లు తన ఇంటిని తగులబెట్టిననూ, నిజాం ప్రభుత్వం తనని పట్టించిన వారికి పదివేల రూపాయల జరిమానాని ప్రకటించిననూ ఏమాత్రం అధైర్యపడకుండా మరింతగా ముందుకు సాగి తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ఒక వ్యక్తిగా కాకుండా 'ప్రజాశక్తి'గా ప్రజ్వలించి చివరి దశ వరకు వీరోచిత పోరాటం సాగించారు.

భారత కమ్యూనిస్ట్ పార్టీ ( మార్క్సిస్ట్ ) తరపున ఉమ్మడి నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుంచి మల్లు స్వరాజ్యం రెండు పర్యాయాలు ( 1978–1983 ఽ 1983–1984 ) శాసన సభ్యురాలుగా కొనసాగారు. కార్మిక – కర్షక సమస్యలపై ఆమె ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఆయా సమస్యల పరిష్కారాల దిశగా ఉద్యమించారు.

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) లో రాష్ట్ర మరియు జాతీయ స్థాయి నాయకురాలిగా మల్లు స్వరాజ్యం అనేక మహిళా సమస్యల పరిష్కారాల కోసం అహర్నిషలు ఉద్యమించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మద్యపాన నిషేధ వ్యతిరేక పోరాటంలోనూ ఆమె క్రియాశీలంగా ఉద్యమించారు. 'నా మాటే తుపాకీ తూటా' అన్న పేరుతో మల్లు స్వరాజ్యం ఆత్మకథ వెలువడి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచింది. తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర చారిత్రాత్మకంగా నిలిచింది. అంతేగాకుండా అనేక ప్రజా పోరాటాల్లో ఆమె నడుం బిగించి కష్టజీవుల అభ్యున్నతి కోసం అహర్నిశలు ఉద్యమించారు. పీడిత ప్రజానీకానికి పోరాట స్ఫూర్తిని రగిలించిన మల్లు స్వరాజ్యం తన 91 సంవత్సరాల వయసులో 2022, మార్చి 19 నాడు మరణించారు. 'దాదాపు ఎనిమిది దశాబ్దాల పాటు ఎర్రజెండాతో మమేకమైన మల్లు స్వరాజ్యం జీవితం కడవరకు పోరాట స్ఫూర్తితో ఉద్యమించడం ఎందరికో చెరగని పోరాట స్ఫూర్తిని రగిలిస్తూనే ఉంది.

# డబ్బు కంటే సంతృప్తి మిన్న....!

**--గుమ్మడి లక్ష్మీనారాయణ, సామాజిక రచయిత**



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** డబ్బు సరిపోవడం లేదు!' ఈ మాట నేడు దాదాపు ప్రతి వర్గం నోటి నుంచి వినిపిస్తోంది. పేదవాడికి ఆదాయం సరిపోవడం లేదు. మధ్యతరగతి యువతకు జీతం సరిపోవడం లేదు. వ్యాపారికి లాభం సరిపోవడం లేదు. రైతుకు పంట చేతికొచ్చినా మిగులుబాటు లేదు. మరి ధనవంతుడికి? అతనికీ.. "ఇంకా కావాలి" అనే ఆలోచనే! అయితే అసలు సమస్య డబ్బులోనా? లేక మనిషి ఆలోచనా విధానంలోనా? ఈ చిక్కు ప్రశ్నకు పరిష్కారం దొరకాలంటే నేటి యువత ఆలోచించాల్సింది చాలా ఉంది.

### సంపాదన సరే సరిపోవడం లేదేందుకు.....?

మనిషి సంపాదన కంటే అతని ఆశలు వేగంగా పరిగెడుతున్నాయి. వంద రూపాయలు సంపాదించే వ్యక్తి రెండు వందల అవసరాలను ఊహిస్తున్నాడు. వెయ్యి రూపాయలు వచ్చినవాడు రెండు వేల ఖర్చుల గురించి ఆలోచిస్తున్నాడు. లక్ష సంపాదించే వ్యక్తి రెండు లక్షల జీవనశైలిని కోరుకుంటున్నాడు. కోటి రూపాయలు ఉన్నవాడు కూడా మరింత సంపాదించాలనే పరుగుల వేటలో ఉన్నాడు. ఇక్కడ గమనించాల్సినది ఒక్కటే ––– ఆదాయం పెరగడం కంటే జీవన ప్రమాణాలపై మన అంచనాలు వేగంగా మారుతున్నాయి. ఒకప్పుడు అవసరంగా ఉన్నది ఇప్పుడు "తక్కువ"గా అనిపిస్తోంది. ఒక బైక్ ఉంటే కారు కావాలి. కారు ఉంటే ఖరీదైన కారు కావాలి. ఒక ఇల్లు ఉంటే మరింత పెద్ద ఇల్లు కావాలి. ఒక మంచి ఫోన్ ఉంటే కొత్త మోడల్ కావాలి. ఇది అవసరాల పెరుగుదలా? లేక పోలికల పెరుగుదలా?

### కెరీర్ అంటే కేవలం జీతం కాదు....!

నేటి యువతకు కెరీర్ అంటే మంచి ఉద్యోగం, భారీ జీతం, విదేశీ అవకాశం, ఖరీదైన కారు, విలాసవంతమైన జీవితం అనే భావన బలపడుతోంది. కానీ కెరీర్ అనేది కేవలం సంపాదన మాత్రమే కాదు. అది మన సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయాణం. మొదటి ఉద్యోగంలో వచ్చే జీతం తక్కువగా ఉండొచ్చు. కానీ ఆ ఉద్యోగం మనకు నేర్పే నైపుణ్యం, అనుభవం, పరిచయాలు, క్రమశిక్షణ భవిష్యత్తులో లక్షల విలువ చేయవచ్చు. అందుకే యువత కెరీర్ ప్రారంభ దశలో "నాకు ఎంత జీతం వస్తుంది?" అనే ప్రశ్నతో మొదలై "నేను ఇక్కడ ఎంత నేర్చుకోగలను?" "నా నైపుణ్యం ఐదేళ్ల తర్వాత ఎంత విలువైనదిగా మారుతుంది?" "ఈ పని నా భవిష్యత్తు కెరీర్‌కు ఎంత ఉపయోగపడుతుంది?" అనే ప్రశ్నల వరకు చేరుతుంది.

### సోషల్ మీడియా వర్సెస్ రియల్ లైఫ్...!

నేటి యువత అసంతృప్తికి మరో ప్రధాన కారణం పోలిక. సోషల్ మీడియాలో ఎవరో విదేశంలో స్థిర పడ్డారు. మరొకరు కొత్త కారు కొన్నారు. ఇంకొకరు కొత్త ఇల్లు కట్టుకున్నారు. మరొకరు భారీ జీతంతో ఉద్యోగం సాధించారు. వాటిని చూసినప్పుడు మన జీవితమే వెనుకబడిపోయిందనే భావన కలుగుతుంది. కానీ మనం చూస్తున్నది వారి జీవితంలోని కొన్ని అందమైన క్షణాలు మాత్రమే. వారి అప్పులు, ఒత్తిడి, వైఫల్యాలు, భయాలు, వ్యక్తిగత సమస్యలు మనకు కనిపించవు. అయినా మనం మన జీవితంలోని పూర్తి కథను, వారి జీవితంలోని కొన్ని చిత్రాలతో పోల్చుకుంటున్నాం. అక్కడి నుంచే అసంతృప్తి మొదలవుతుంది.ల "ఇంకొంచెం సంపాదిస్తే..." అనే మాయ కాస్తా "ఇంకొంచెం సంపాదిస్తే హ్యాపీగా ఉంటాను." ఈ మాటకు ముగింపు ఎక్కడుంది? మొదట నెలకు రూ.30 వేలు కావాలి. తర్వాత రూ.50 వేలు. ఆపై 1లక్ష. లక్ష వచ్చిన తర్వాత రెండు లక్షలు. రెండు లక్షలు తర్వాత మరింత. ఆదాయం పెరుగుతున్న కొద్దీ.. జీవన ప్రమాణాల అంచనాలు కూడా పెరుగుతుంటే, మనిషికి ఎప్పటికీ "సరిపోతుంది" అనే భావన రాదు. సంపాదనకు లక్ష్యం ఉండాలి. కానీ ఆశకు హద్దు కూడా అనివార్యమే! లేకపోతే కెరీర్ ఎదుగుదల చివరకు జీవితాన్ని నడిపించదు, జీవితం మొత్తం కెరీర్ చేతిలోకి వెళ్లిపోతుంది.



### యువత కోరుకునేది అధిక జీతమా..ఆర్థిక క్రమశిక్షణా.....?

ఎంతసంపాదిస్తున్నామన్నది ముఖ్యం అయినప్పుడు, ఎంత,దాచుకుంటున్నాం? ఎంత పెట్టుబడి పెడుతున్నాం? ఎంత ఖర్చు చేస్తున్నాం? అవసరం లేని ఖర్చులను ఎంత నియంత్రిస్తున్నాం? అనే ప్రశ్నలు కూడా అంతే ముఖ్యం. జీతం పెరిగిన ప్రతిసారీ ఖర్చులు కూడా అదే స్థాయిలో పెంచుకుంటే, అధిక ఆదాయం వచ్చినా ఆర్థిక స్వేచ్ఛ రాదు. అందుకే యువత కెరీర్ ప్రారంభం నుంచే కొన్ని అలవాట్లు పెంచుకోవాలి. సంపాదించాలి. కానీ మొత్తం ఖర్చు చేయకూడదు. దాచుకోవాలి కానీ భయంతో జీవించకూడదు. పెట్టుబడి పెట్టాలి కానీ అవగాహనతోనే ముందుకెళ్లాలి. అవసరాలు తీర్చుకోవాలి కానీ ప్రదర్శన కోసం కాదు. డబ్బు ఉపయోగపడాలి. జీవితాంతం డబ్బు కోసం పనిచేసే పరిస్థితి రాకూడదు. కెరీర్ పరుగులో ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయొద్దు. యువత సాధారణంగా "ఇప్పుడే కష్టపడాలి... తర్వాత జీవితం ఎంజాయ్ చేద్దాం" అనుకుంటుంది. కానీ ఆ "తర్వాత" ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు! ఉద్యోగం కోసం ఆరోగ్యాన్ని త్యాగం చేయడం, ప్రమోషన్ కోసం నిద్రను కోల్పోవడం, ఎక్కువ సంపాదన కోసం కుటుంబాన్ని నిర్లక్ష్యం చేయడం ––– ఇవన్నీ విజయానికి చెల్లించే భారీ మూల్యం. ఆరోగ్యం పోయిన తర్వాత సంపాదించిన డబ్బుకు విలువ ఉండదు. కెరీర్ ఎదుగుదలతో పాటు ఆరోగ్యం, కుటుంబం, స్నేహాలు, వ్యక్తిగత సమయం, మానసిక ప్రశాంతత కూడా ఎదుగుదలలో భాగం కావాలి.

### భవిష్యత్తు కోసం వర్తమానం కోల్పోకూడదు....!

భవిష్యత్తు కోసం పొదుపు చేయాలి. కెరీర్ కోసం కష్టపడాలి. నైపుణ్యాలు పెంచుకోవాలి. లక్ష్యాలు పెట్టుకోవాలి. కానీ భవిష్యత్తు కోసం జీవిస్తూ వర్తమానాన్ని పూర్తిగా కోల్పోవద్దు. ఇరవై ఐదేళ్ల వయసులో నలభై ఏళ్ల జీవితాన్ని సంపాదించడానికి ప్రయత్నిస్తూ, ఆ ఇరవై ఐదేళ్ల జీవితాన్ని మర్చిపోతే ప్రయోజనం ఏమిటి? కెరీర్‌లో ఎదగాలి. కానీ ఎదుగుదల అంటే కేవలం జీతం పెరగడం కాదు. మన సామర్థ్యం పెరగాలి. ఆలోచనా విధానం మారాలి. బాధ్యత పెరగాలి. ఆర్థిక అవగాహన అవసరం. మన వ్యక్తిత్వం ఉత్తమం. అప్పుడే కెరీర్‌కు నిజమైన అర్థం ఉంటుంది. మరి సంపద అంటే..కోట్ల రూపాయలు ఉన్నా.. ప్రశాంతత లేని వ్యక్తి నిజంగా ధనవంతుడా? చిన్న ఇంట్లో ఉన్నా కుటుంబంతో నవ్వుతూ, ఆరోగ్యంగా, అప్పుల బాధ లేకుండా, తనకు నచ్చిన పనిని చేస్తూ జీవించే వ్యక్తి నిజంగా పేదవాడా? సంపదకు కేవలం బ్యాంకు బ్యాలెన్స్‌నే ప్రమాణంగా పెట్టలేం కదా! ఆరోగ్యం ఒక సంపద. సమయం ఒక సంపద. నైపుణ్యం ఒక సంపద. మంచి సంబంధాలు ఒక సంపద. మనశ్శాంతి ఒక సంపద. ఆర్థిక స్వాతంత్ర్యం మరింత సంపద. డబ్బు జీవనానికి అవసరం. కానీ డబ్బే జీవితం కాదు.

### యువత గుర్తుంచుకోవాల్సిన విషయం....!

జీవితంలో ఆశ ఉండాలి. లక్ష్యం ఉండాలి. ఎదగాలనే తపన ఉండాలి. సంపాదించాలనే కోరిక కూడా తప్పు కాదు కానీ ఆశ మనల్ని ముందుకు నడిపించాలి, మనల్ని బానిసలుగా మార్చకూడదు. ఇతరులతో పోటీ పడటానికి కాకుండా నిన్నటి మనతో మనమే పోటీ పడాలి. పక్కవాడి జీతం ఎంత అని చూసే బదులు, మన నైపుణ్యం ఎంత పెరిగిందో చూడాలి. ఇతరుల ఇల్లు ఎంత పెద్దదో చూసే బదులు, మన ఆర్థిక స్థితి ఎంత బలపడిందో చూడాలి. ఇతరుల జీవనశైలిని అనుకరించే బదులు, మనకు సరిపోయే జీవితాన్ని నిర్మించుకోవాలి. డబ్బు సంపాదించండి. నైపుణ్యాలు పెంచుకోండి. కెరీర్‌లో ఎదగండి. భవిష్యత్తుకు భద్రత కల్పించుకోండి. కానీ ఈ ప్రయాణంలో ఒక విషయం మాత్రం మర్చిపోవద్దు. డబ్బు సరిపోవడం లేదని అనిపించడానికి కారణం ఆదాయం తక్కువ కావడం మాత్రమే కాదు. చాలాసార్లు మన కోరికలు ఆదాయం కంటే వేగంగా పరుగెత్తడమే అసలు కారణం. చివరికి జీవితం మనకు వేసే ప్రశ్న––– "నువ్వు ఎంత సంపాదించావు?" అనేది కాదు... "నువ్వు సంపాదించిన దానితో ఎంత ప్రశాంతంగా, విలువలతో జీవించావు?" అనేదే. అందుకే యువతకు కావాల్సింది కేవలం పెద్ద జీతం కాదు ––– స్థూల దృష్టి. సంపాదించాలి... కానీ జీవించడాన్ని, మనశ్శాంతిని కోల్పోకూడదు. ఆశ ఉండాలి... కానీ "సరిపోతుంది" అనే "ఆత్మ సంతృప్తి" ఉంటే..అదే నిజమైన కెరీర్ విజయం. అదే నిజమైన సంపద.

## ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం

-- వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే
-- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం (సెప్టెంబర్ 10) సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటి మాట్లాడుతూ.. ఈ సంవత్సరం ఆత్మహత్యల నివారణ దినోత్సవ ముఖ్య ఉద్దేశం "చేంజింగ్ ది నరేటివ్ ఆన్ సూసైడ్"అని తెలిపారు. సమాజంలో ఆత్మహత్యలపై ఉన్న అపోహలను వీడి, మానసిక సమస్యలపై బాహాటంగా మాట్లాడే వాతావరణాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించాలని పిలుపునిచ్చారు.

**సదస్సులోని ముఖ్య విషయాలు,ఆత్మహత్యల నివారణకు కొత్త దృక్పథం**

"మౌనాన్ని వీడదాం – సంభాషణను ప్రారంభిద్దాం" అనే నినాదంతో ఆత్మహత్యల పట్ల సమాజంలో ఉన్న ప్రతికూల ఆలోచన ధోరణిని మార్చాల్సిన అవసరం ఉంది.

ముందస్తు హెచ్చరిక గుర్తింపు,తీవ్ర నిరాశ, ఒంటరితనం, ప్రవర్తనలో అకస్మాత్తుగా వచ్చే మార్పులు, శారీరక వ్యాకులత వంటి ప్రాథమిక సూచికలను ముందుగానే గుర్తించి తగిన సహాయం అందించడం ద్వారా ఒక విలువైన ప్రాణాన్ని కాపాడుకోవచ్చని స్పష్టం చేశారు.

ఒత్తిడి నిర్వహణ మానసిక ఒత్తిడిని అధిగమించడానికి యోగా, ధ్యానం, క్రీడలు మరియు సానుకూల దృక్పథం ఎంతో సహాయపడతాయని విద్యార్థులకు సూచించారు. చదువు మరియు భవిష్యత్తుపై ఉన్న భయాలను అధిగమించేందుకు సరైన ప్రణాళికతో ముందుకు సాగాలని తెలిపారు.సమయానికి సహాయం పొందడం మానసిక సమస్యలతో బాధపడుతున్నప్పుడు నామోషి పడకుండా తక్షణమే నిపుణులైన కౌన్సెలర్లు, మానసిక వైద్యులు లేదా మానసిక ఆరోగ్య హెల్ప్‌లైన్లను సంప్రదించి సకాలంలో సలహాలు పొందడం అత్యంత ముఖ్యమని వివరించారు మరియు టోల్ ఫ్రీ నంబర్ 14416 ద్వారా తగిన కౌన్సిలింగ్, సలహాలు , సూచనలు , సేవలు పొందవచ్చు అని తెలిపినారు విద్యార్థులు వైఫల్యాలకు కుంగిపోకుండా, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని ఉన్నతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్.సి.డి. ప్రోగ్రాం అధికారి డా.వెంకట స్వామి , డి.పి.సి.సిద్ది రామేశ్వర్ రావు మరియు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచారం రిజర్వాయర్‌పై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే మదన్ మోహన్ విజ్ఞప్తి**



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 10(ప్రజా జ్యోతి )** రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకోవాలని, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పోచారం రిజర్వాయర్‌పై ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రభుత్వాన్ని కోరారు.శాసనసభలో మంగళవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో ఇప్పటికే రామగుండం టీఎన్ పీసీ వద్ద 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్ట్ విజయవంతంగా కొనసాగుతోందని గుర్తు చేశారు. అదే తరహాలో పోచారం రిజర్వాయర్‌పై కూడా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.పోచారం రిజర్వాయర్‌లో సుమారు 14.14 చదరపు కిలోమీటర్ల వాటర్ స్ప్రెడ్ ఏరియా, 2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని, భూసేకరణ అవసరం లేకుండానే పరిమిత స్థలంలో నీటిపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా ద్వంద్వ ప్రయోజనం కలుగుతుందని ఆయన వివరించారు. ఒకవైపు విద్యుత్ ఉత్పత్తి పెరగడంతో పాటు, రిజర్వాయర్‌పై ప్యానెళ్లు ఏర్పాటు చేయడం వల్ల నీటి ఆవిరీభవనం 30 శాతం వరకు తగ్గుతుందని తెలిపారు. రామగుండం ప్రాజెక్ట్ ద్వారా నీటి సంరక్షణతో పాటు బొగ్గు వినియోగం, కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతున్నాయని అన్నారు.కాబట్టి పోచారం రిజర్వాయర్‌పై 40–50 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని కోరారు. అలాగే నిజాంసాగర్, శ్రీరాంసాగర్ వంటి రాష్ట్రంలోని ఇతర రిజర్వాయర్లలోనూ ఇలాంటి ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# గూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్ల పంపిణీ

**విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత**


**పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్**



**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా గూడెం గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ పాల్గొని విద్యార్థులకు స్వయంగా బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం అవసరమైన సౌకర్యాలను కల్పిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మోతే యాదగిరి గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. బూట్లు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు వంటి సదుపాయాలు విద్యార్థుల చదువుకు మరింత తోడ్పాటునిస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సౌకర్యాన్ని సక్రమంగా విద్యార్థులకు అందజేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలను శ్రద్ధగా అభ్యసించాలని సూచించారు. బూట్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ప్రభుత్వం తమకు అందిస్తున్న సౌకర్యాల పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర రక్షాబంధన్ పురస్కారానికి మోతీలాల్

**అన్నాచెల్లెళ్ల అనుబంధంపై కవితకు దక్కిన గౌరవం**



**గాంధారి, సెప్టెంబరు 10 (ప్రజాజ్యోతి)** ప్రముఖ కవి, రచయిత మోతీలాల్ ఆరె కటికకు ప్రతిష్ఠాత్మక 'అక్షర రక్షాబంధన్--2026' సాహిత్య పురస్కారం దక్కింది. శ్రీ గౌతమేశ్వర సాహితి కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో గతవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రకటించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. దూడపాక శ్రీధర్ సంపాదకత్వంలో రూపొందించిన 'అనుబంధాల పున్నమి' కవితా సంకలనాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు.రాఖీ పౌర్ణమి విశిష్టతతో పాటు అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న పవిత్రమైన అనుబంధాన్ని కవితా రూపంలో చాటిచెప్పినందుకు మోతీలాల్ ఆరె కటికను పురస్కారానికి ఎంపిక చేశారు. అనివార్య కారణాల వల్ల కార్యక్రమానికి ఆయన హాజరుకాలేకపోయారు. దీంతో నిర్వాహకులు పురస్కార పత్రం, కవితా పుస్తకాలు, గోల్డ్ మెడల్‌ను కొరియర్ ద్వారా పంపించగా గురువారం ఆయన అందుకున్నారు.ఈ సందర్భంగా మోతీలాల్ మాట్లాడుతూ.. అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని, రాఖీ పౌర్ణమి ప్రాధాన్యాన్ని చాటిచెప్పేలా 'అనుబంధాల పున్నమి' సంకలనాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. తల్లి తన పిల్లలను ఎలా రక్షిస్తుందో.. అక్కాచెల్లెళ్ల ప్రేమానురాగాలు కూడా జీవితంలో అదే విధంగా రక్షణగా నిలుస్తాయని తెలిపారు. అందుకే తన కవితలో అక్కాచెల్లెళ్ల అనుబంధాన్ని 'మన అమ్మ రూపం'గా అభివర్ణించినట్లు చెప్పారు.మహిళలకు, తోబుట్టువుల బంధానికి కంటికి రెప్పలా గౌరవం, రక్షణ కల్పించడమే నిజమైన రాఖీ కానుక అని పేర్కొన్నారు. ఈ సందేశాన్ని తన అక్షరాల ద్వారా సమాజానికి అందించే అవకాశం కల్పించిన డా. దూడపాక శ్రీధర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం

**సీపీఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్**



**గాంధారి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పేదల హక్కుల కోసం ఉద్యమించాలని సీపీఎం ఎల్లారెడ్డి ఏరియా కార్యదర్శి మోతి రామ్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం గాంధారి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడి ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఆమె పోరాటం చారిత్రకమైనదని పేర్కొన్నారు. నేడు బడా పెట్టుబడిదారులు, భూస్వాములకు వ్యతిరేకంగా పేదలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.సాయుధ పోరాటం అనంతరం పేదలకు పంపిణీ చేసిన భూముల్లో చాలా వరకు ప్రస్తుతం భూస్వాముల చేతుల్లోకి వెళ్లిపోయాయని ఆరోపించారు. పేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూములను కాపాడుకోవడంతో పాటు అన్యాక్రాంతమైన భూములను తిరిగి సాధించేందుకు మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు స్వరాభి కిషన్‌రావు, ప్రకాష్, మధు, గణేష్, సాయిలు పోతంగల్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో యూనిఫామ్స్ తయారు చేయాలి

**ఎంపిడిఓ రాజేశ్వర్**



**గాంధారి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలో రెండో విడత ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ తయారీ కోసం ఏర్పాటు చేసిన కటింగ్ సెంటర్‌ను ఎంపీడీవో రాజేశ్వర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కటింగ్ పనులను పరిశీలించారు. విద్యార్థులకు అందించే దుస్తులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కటింగ్ చేసి, చక్కగా కుట్టి అందించాలని సూచించారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా నిర్ణీత సమయంలో యూనిఫామ్స్ సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీ గొర్రె రాములు, నారాయణ, కటింగ్ మాస్టర్లు ముస్కాన్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్‌లోని తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) సమావేశంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, రానున్న అసెంబ్లీ సమావేశాల వ్యూహం, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణ వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది.ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో వేగం పెంచాలని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు తన నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -10(ప్రజా జ్యోతి )** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత, ఐక్యూఏసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ..చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలి. తమకు ఎక్కడైనా అన్యాయం జరిగినప్పుడు ధైర్యంగా ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు.తెలుగు శాఖ అధ్యక్షులు, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డా. వి. శంకరయ్య మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన ధీరవనిత చాకలి ఐలమ్మ. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం ఆమె చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. చంద్రకాంత్, టీఎస్కేసీ సమన్వయకర్త జంగం శివకుమార్, అధ్యాపకులు అమరేశం ప్రభాకర్ రావు, డా. అరుణ్ కుమార్, కృష్ణ ప్రసాద్, డా. గంగారెడ్డి, సంతోష్, శశిధర్, డా. గోదావరి, సురేష్ రెడ్డి, సంగీత, నరేష్ గౌడ్, కీర్తి స్వప్న, లక్ష్మణ్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధారణ ఆరోగ్య శిబిరం నిర్వహణ



**సదాశివనగర్, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** మర్కల్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సాధారణ ఆరోగ్య శిబిరాన్ని సదాశివనగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరంలో విద్యార్థినులకు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అనారోగ్యంతో ఉన్న విద్యార్థినులను గుర్తించి, అవసరమైన మందులను అందించారు. విద్యార్థినులకు ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు.

ఈ ఆరోగ్య శిబిరంలో డా. మారుతిబాబు, ఆర్ బి ఎస్ కే సావిత్రి,రమ్య, విద్యార్థినులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. శిబిరాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ఇటువంటి ఆరోగ్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రిన్సిపాల్ డా. శోభారాణి తెలిపారు.

# ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుంది

**మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్**




**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -10(ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నదని మునిసిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు గురువారం ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో విద్యార్థులకు యూనిఫాం, షూస్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్కులు ,పాఠ్యపుస్తకాలు ,యూనిఫాం, షూస్ అందిస్తున్నదని అన్నారు. దీంతోపాటు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నదని దీని ద్వారా విద్యార్థులు పస్తులు లేకుండా విద్యను నేర్చుకుంటున్నారని అన్నారు. విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులు కావాలని సూచించారు కార్యక్రమంలో ప్రిన్సిపల్ తోట గాంధీ, వైస్ ప్రిన్సిపల్ ఆల్తమాష్ జహంగీర్ ఉపాధ్యాయులు రాజశేఖర్, లక్ష్మణ్ సింగ్, విద్యారమణ, కోఆప్షన్ సభ్యులు పప్పు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సన్నిధికి పాదయాత్ర

**-- గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్**





**కామారెడ్డి ప్రతినిధి రామ్మూర్తి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, పవిత్రమైన పుణ్యక్షేత్రం వేములవాడ రాజన్న రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి కాలినడకన వెళ్లడం జరిగింది. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకొని, గ్రామం సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు బాగుండాలని స్వామివారి వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని కోడె లేగల ముక్కులను చెల్లించుకున్నారు.

# సంఘాల నిర్వహణపై అవగాహన



**గాంధారి, సెప్టెంబరు 10 (ప్రజాజ్యోతి )** మహిళా సంఘాల సభ్యులు బ్యాంకులు, శ్రీనిధి ద్వారా పొందుతున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని అధికారులు సూచించారు.గాంధారి మండలంలోని మణికంఠ గ్రామ సంఘం ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. గ్రామ సంఘం అధ్యక్షురాలు వడ్ల శారద, కార్యదర్శి డిస లక్ష్మమ్మ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో లోకోస్, ఈ-కేవైసీ, బ్యాంకు రుణాలు, శ్రీనిధి రుణాలు, టాస్, ఉల్లాస్ కార్యక్రమాలపై చర్చించారు.సంఘాల పుస్తకాల నిర్వహణ, సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడం, రుణాల వినియోగం తదితర అంశాలపై సభ్యులకు అవగాహన కల్పించారు. మహిళలు రుణాలను ఉత్పాదక కార్యక్రమాలకు వినియోగించి కుటుంబ ఆదాయాన్ని పెంచుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీ గొర్రె రాములు, వీఓఏ వనిత పాల్గొన్నారు.

# ఐలమ్మ వర్ధంతి లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి



**సదాశివనగర్, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం మాజీ జెడ్పిటిసి పడేగెలా రాజేశ్వరరావు గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతిలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసినారు. ఆయన మాట్లాడుతూ ఐలమ్మ చేసిన పోరాటం యువతకు ఎంతో ఆదర్శంగా ఉంటుంది మహిళా అయినప్పటికీ ముందడుగు వేసి వీరనారి వనితగా పోరాటంలో వెనుకడుగు వేయకుండా నేటి యువతకు ఆదర్శం అని అన్నారు

# ట్రాన్స్‌కో నిర్లక్ష్యంపై మండల సర్వసభ్య సమావేశం భగ్గుమంది





వరుసగా మూడు సమావేశాలకు ఏఈ గైర్హాజరు.. సర్పంచుల ఆగ్రహం

ఫోన్ చేసినా స్పందించని ఏఈ.. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపణ

నిధులు, సంక్షేమ పథకాల అమలులో వివక్ష వద్దు.. అన్ని గ్రామాలకు సమానంగా అభివృద్ధి నిధులు ఇవ్వాలి

పండుగల నేపథ్యంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు, పాత స్తంభాలు వెంటనే మార్చాలి

అధికారుల గైర్హాజరుపై అసహనం వ్యక్తం చేసిన మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు మండల స్థాయి సమావేశాలకు హాజరుకాకపోవడం, సర్పంచులు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడం పట్ల కామారెడ్డి మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామాల్లో విద్యుత్ సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ వాటి పరిష్కారంపై ట్రాన్స్‌కో అధికారులు సరైన శ్రద్ధ చూపడం లేదని మండిపడ్డారు. కామారెడ్డి రూరల్ ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ వరుసగా మూడు మండల పరిషత్ సమావేశాలకు హాజరు కాకపోవడాన్ని సర్పంచులు తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులుగా తాము గ్రామాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నా స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల స్థాయి 45 రోజుల సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో హెప్సీబా రాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల పరిధిలో మొత్తం 14 గ్రామ పంచాయతీలు ఉండగా 10 మంది సర్పంచులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో గ్రామాల వారీగా సమస్యలను ప్రస్తావిస్తూ సర్పంచులు అధికారులను ప్రశ్నించారు.

మూడు సమావేశాలకు ఏఈ రాకపోవడంపై తీవ్ర నిరసన

సమావేశం ప్రారంభమైన వెంటనే గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై సర్పంచులు చర్చకు తెరలేపారు. విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలు అత్యవసరమైనవని, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే తమ సమస్యలను వివరించేందుకు నిర్వహిస్తున్న మండల సమావేశాలకు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ వరుసగా మూడు సార్లు హాజరు కాకపోవడం పట్ల సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నా, పాత స్తంభాలు ప్రమాదకరంగా మారినా అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. సమస్య వచ్చినప్పుడు ఏఈకి ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడం లేదని, ఎన్నిసార్లు సంప్రదించినా స్పందన లేకపోవడంతో ప్రజలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

తాము ప్రజల ఓట్లతో ఎన్నికైన సర్పంచులమని, గ్రామ ప్రజల తరఫున అధికారులను ప్రశ్నించడం తమ బాధ్యత అని తెలిపారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పుడు కనీసం ఫోన్‌లో అయినా స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

**వినాయక చవితి నేపథ్యంలో విద్యుత్ భద్రతపై ఆందోళన**

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామాల్లో విద్యుత్ భద్రతపై సర్పంచులు ప్రత్యేకంగా ఆందోళన వ్యక్తం చేశారు. అనేక గ్రామాల్లో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్నాయని, విద్యుత్ స్తంభాలు పాతబడిపోయి ప్రమాదకరంగా మారాయని తెలిపారు. వినాయక మండపాలు, ఊరేగింపులు, పండుగ కార్యక్రమాల సమయంలో ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వస్తారని, ఈ సమయంలో వేలాడుతున్న విద్యుత్ తీగలు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. వెంటనే గ్రామాల్లో విద్యుత్ లైన్లను తనిఖీ చేసి, కిందికి వేలాడుతున్న తీగలను పైకి సరిచేయాలని, ప్రమాదకరంగా ఉన్న పాత స్తంభాలను తొలగించి కొత్త స్తంభాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

**కొటల పల్లిలో విద్యుత్ తీగల సమస్య**

కొటల పల్లి గ్రామంలో విద్యుత్ తీగలు కిందికి వేలాడుతున్న విషయాన్ని సర్పంచులు ఆకుల శ్యామ్ ఇస్రోజీవాడి గ్రామంలో సర్పంచ్ మల్లేష్, క్యాసం పల్లి గ్రామంలో సర్పంచ్ అడప శ్యామ్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గత సంవత్సరం వినాయక చవితి సమయంలో ఒక వ్యక్తికి విద్యుత్ షాక్ తగిలిన ఘటన చోటుచేసుకున్నప్పటికీ, ఇప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని తెలిపారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన సమస్యల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, పండుగకు ముందే ప్రమాదకరమైన విద్యుత్ తీగలు, స్తంభాలను సరిచేయాలని కోరారు. గ్రామంలో వీధిలైట్లు ఏర్పాటు చేసినప్పుడల్లా విద్యుత్ లోడ్ సమస్యలు ఏర్పడి ట్రాన్స్‌ఫార్మర్‌పై ప్రభావం పడుతోందని సర్పంచ్ చిందం మల్లేష్ తెలిపారు. గ్రామంలో పనిచేస్తున్న లైన్మెన్ రమేష్‌ను వ...

# గర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కామారెడ్డి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పుతూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ కోరారు.



కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు డి. ప్రభాకర్, టి. అశోక్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్, సత్యం, ఆర్. నర్సింలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డయల్-100కు స్పందించి తల్లి, ఇద్దరు చిన్నారులను కాపాడిన పోలీసులు

రైల్వే పట్టాల వద్దకు ఇద్దరు పిల్లలతో వెళ్లిన వివాహిత..

క్షణాల్లో స్పందించిన కామారెడ్డి టౌన్ పోలీసులు




**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వివాహిత తన ఇద్దరు చిన్నారులతో కలిసి రైల్వే పట్టాల వద్దకు వెళ్లిన ఘటనలో కామారెడ్డి టౌన్ పోలీసులు సమయస్ఫూర్తితో స్పందించి ముగ్గురినీ సురక్షితంగా కాపాడారు. లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెందిన సంధ్యారాణి అనే వివాహిత కుటుంబ సమస్యల కారణంగా తీవ్ర ఆందోళనకు గురైనట్లు సమాచారం. గురువారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో సంధ్యారాణి తన ఐదేళ్ల కుమారుడు, మూడేళ్ల కుమార్తెను వెంట తీసుకుని రైల్వే స్టేషన్ వైపు వెళ్లినట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆమె ఆత్మహత్య చేసుకునే ప్రమాదం ఉందని డయల్-100కు సమాచారం రావడంతో




కామారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. నరహరి ఆదేశాల మేరకు బ్లూకోల్ట్స్ సిబ్బందిని వెంటనే అప్రమత్తం చేశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఎలాంటి ఆలస్యం చేయకుండా రైల్వే ట్రాక్ ప్రాంతానికి చేరుకుని గాలింపు చేపట్టారు. అక్కడ సంధ్యారాణిని ఇద్దరు చిన్నారులతో కలిసి గుర్తించి, వారిని సురక్షితంగా అక్కడి నుంచి తీసుకువచ్చారు. అనంతరం తల్లి, ఇద్దరు పిల్లలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి వారికి భరోసా కల్పించారు. పోలీసులు సంధ్యారాణితో ఆప్యాయంగా మాట్లాడి, కుటుంబ సమస్యలు, ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవితంపై ఆశతో ముందుకు సాగాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆమెకు అవసరమైన సహకారం అందిస్తామని భరోసా కల్పించారు. డయల్-100కు అందిన సమాచారాన్ని వెంటనే పరిగణనలోకి తీసుకుని బ్లూకోల్ట్స్ సిబ్బంది వేగంగా స్పందించడం వల్ల తల్లి, ఇద్దరు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడ్డారు. పోలీసుల సమయస్ఫూర్తి, అప్రమత్తతపై పలువురు అభినందనలు తెలిపారు. మూడు ప్రాణాలకు ప్రమాదం ఏర్పడే పరిస్థితిలో క్షణాల్లో స్పందించి వారిని సురక్షితంగా కాపాడిన కామారెడ్డి టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ అభినందించినట్లు పోలీసులు తెలిపారు. ఆపదలో ఉన్నప్పుడు వెంటనే డయల్-100/112కు సమాచారం అందించాలని, సమస్యలు ఎదురైనప్పుడు ఆత్మహత్య వంటి నిర్ణయాలకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసుల సహాయం తీసుకోవాలని పోలీసులు సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.

# రైతు రిజిస్ట్రేషన్‌తో వ్యవసాయ సేవలు మరింత సులభతరం

ఫర్టిలైజర్ బుకింగ్‌కు ఇబ్బందులు ఉండవు.

అన్ని భూముల మ్యాపింగ్, పంటల నమోదు

రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి :

ఏఈఓ తేజస్విని

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** క్యాసంపల్లి రైతులకు ప్రభుత్వం అందించే వ్యవసాయ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు రైతుల భూములు, పంటల వివరాలను పక్కాగా నమోదు చేసేందుకు చేపట్టిన రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని క్యాసంపల్లి రైతు వేదికలో నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పలువురు రైతులు హాజరై తమ వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈఓ తేజస్విని మాట్లాడుతూ రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. ప్రతి రైతు తమకు సంబంధించిన వివరాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వం అందించే వ్యవసాయ సంబంధిత సేవలను సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతుల వివరాలు పక్కాగా నమోదు కావడం వల్ల భవిష్యత్‌లో వ్యవసాయ రంగానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు వీలవుతుందని తెలిపారు.

**ఫర్టిలైజర్ బుకింగ్ సులభతరం**

రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల రైతు సోదరులకు అవసరమైన ఫర్టిలైజర్ బుకింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని ఏఈఓ తేజస్విని వివరించారు. ఎరువుల కోసం రైతులు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, రైతులకు అవసరమైన ఎరువుల సరఫరా ప్రక్రియను



క్రమబద్ధీకరించేందుకు ఈ రిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు.

**అన్ని భూముల వివరాల నమోదు**

ఒక రైతుకు ఒకే గ్రామంలో కాకుండా వివిధ గ్రామాల శివార్లలో భూములు ఉన్నప్పటికీ, రైతు రిజిస్ట్రేషన్ ద్వారా ఆయా భూముల వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతుకు ఎన్ని గ్రామాల పరిధిలో భూములు ఉన్నా వాటికి సంబంధించిన వివరాలను నమోదు చేసి భూముల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని వివరించారు. దీంతో రైతుల భూములకు సంబంధించిన వివరాలు స్పష్టంగా అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**పంట వివరాల నమోదు కూడా..**

రైతు రిజిస్ట్రేషన్‌తో పాటు రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను కూడా నమోదు చేయడం జరుగుతుందని ఏఈఓ తెలిపారు. రైతు ఏ భూమిలో ఏ పంట సాగు చేస్తున్నారనే వివరాలు నమోదు కావడం ద్వారా వ్యవసాయ శాఖకు గ్రామాల వారీగా సాగు పరిస్థితులపై స్పష్టమైన సమాచారం అందుతుందని చెప్పారు. తద్వారా రైతులకు అవసరమైన వ్యవసాయ సేవలను అందించేందుకు, పంటల ఆధారంగా వివిధ కార్యక్రమాలను అమలు చేసేందుకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. రైతులు తమ భూముల వివరాలు, సాగు వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవడంతో భవిష్యత్‌లో ప్రభుత్వ వ్యవసాయ సేవలను పొందే సమయంలో ఇబ్బందులు తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకుని, ఏమైనా తప్పులు ఉంటే సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చి సరిచేసుకోవాలని సూచించారు.

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం చేపడుతున్న రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ తేజస్విని కోరారు. రైతులు నిర్లక్ష్యం చేయకుండా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవడం ద్వారా భూముల మ్యాపింగ్, పంటల నమోదు, ఫర్టిలైజర్ బుకింగ్ వంటి వ్యవసాయ సేవలకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. క్యాసంపల్లి రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులు ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకున్నారు. వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు, సలహాలు అందించారు. రైతులు తమకు కలిగే ప్రయోజనాలను తెలుసుకుని రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకునేలా అధికారులు అవగాహన కల్పించారు.

# రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న భూపతి

**ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన భూపతి**

**ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బీరయ్యకు అత్యవసర రక్తదానం**

**లింగయ్యపల్లి ఉప సర్పంచ్ భర్త సేవాభావానికి గ్రామస్థుల అభినందనలు**

**కామారెడ్డి టౌన్ మండలం, సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి** ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం, అత్యవసర సమయంలో తన వంతు సహాయం అందించడం ద్వారా లింగయ్యపల్లి గ్రామానికి చెందిన భూపతి మానవత్వాన్ని చాటుకున్నారు. ఐదు రోజుల క్రితం లింగయ్యపల్లి గ్రామ బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రామారెడ్డి గ్రామానికి చెందిన బీరయ్య అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడిన బీరయ్యకు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న క్రమంలో అత్యవసరంగా రక్తం అవసరం ఏర్పడింది. బీరయ్యకు రక్తం అవసరమనే విషయం నంగి సంతోష్, భాస్కర్‌లకు తెలియడంతో వారు వెంటనే లింగయ్యపల్లి ఉప సర్పంచ్ భర్త భూపతికి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. విషయం తెలుసుకున్న భూపతి ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి, వెంటనే ఆసుపత్రికి వెళ్లి అవసరమైన రక్తాన్ని దానం చేశారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి చికిత్స సమయంలో రక్తం అందించడం ద్వారా భూపతి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటారు. అలాంటి సమయంలో విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. రక్తదానం చేసిన భూపతిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు అభినందించారు.

**ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడమే నిజమైన మానవత్వం**

రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడేందుకు సహకరించే అవకాశం లభిస్తుందని, అందువల్ల ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని భూపతి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సమయానికి రక్తం అందించడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి అవసరమైన వారికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

లింగయ్యపల్లి గ్రామ బస్టాండ్ వద్ద జరిగిన ప్రమాదంలో గాయపడిన బీరయ్యకు చికిత్స కొనసాగుతున్న నేపథ్యంలో, రక్తం అవసరమని తెలిసిన వెంటనే స్పందించి రక్తదానం చేసిన భూపతి సేవాభావం పలువురి ప్రశంసలు అందుకుంది.



రాజకీయాలు, ప్రాంతాలు, వ్యక్తిగత పరిచయాలకు అతీతంగా ఆపదలో ఉన్న వ్యక్తికి సహాయం చేయడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని వారు ఆకాంక్షించారు.

# నేడు యూరియా పంపిణీ --సీఈఓ లింగమూర్తి

**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం ఎల్లారెడ్డి క్లస్టర్ పరిధిలోని రైతులకు నేరుగా ఉదయం 8 గంటల నుండి ఆన్లైన్లో



యూరియాను బుక్ చేసుకోవాలని, తదుపరి యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని రామారెడ్డి, పోసానిపేట్ ,గ్రామాలు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. సొసైటీలలో యూరియా అందుబాటులో ఉంటుందని, అదేవిధంగా రైతులు తమ వెంట ఆధార్ కార్డు, క్యూఆర్ కోడ్ తీసుకొని రావాల్సి ఉంటుందని తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967

# చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పరిశీలన





**సాగునీటి విడుదల కార్యక్రమానికి విస్తృత ఏర్పాట్లు**
**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి: పోచారం భాస్కర్ రెడ్డి**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి)** చందూర్ మండల కేంద్రంలో ఈ నెల 12వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ల ప్రారంభోత్సవం, ఆయకట్టు పొలాలకు సాగునీటి విడుదల కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో గురువారం మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి చందూర్, ఉమ్మడి వర్ని మండలాల నాయకులతో కలిసి లిఫ్ట్ ఇరిగేషన్ మోటారు పంపులను, సాగునీటి విడుదలకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం కార్యక్రమం నిర్వహించనున్న సభా స్థలాన్ని కూడా పరిశీలించి స్థానిక నాయకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోచారం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఆయకట్టు రైతులకు సాగునీరు అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పొలాలకు సమృద్ధిగా నీరు చేరడంతో రైతులు పంటల సాగును విస్తరించుకునే అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. సాగు విస్తీర్ణం పెరగడంతో రైతుల దిగుబడులు, ఆదాయం కూడా పెరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నెల 12న నిర్వహించనున్న కార్యక్రమానికి చందూర్, ఉమ్మడి వర్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని స్థానిక నాయకులను ఆయన ఆదేశించారు. సభా ప్రాంగణం, రైతులు కూర్చునే ప్రదేశాలు, తాగునీరు, పార్కింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. చందూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందుబాటులోకి రావడం వల్ల ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని నాయకులు తెలిపారు. సాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో వ్యవసాయ రంగానికి మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందూర్, ఉమ్మడి వర్ని మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు

# నూతన ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఆధార్ సేవలు మరింత చేరువ**
**ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం**

**భద్రాద్రి కొత్తగూడెం :** కొత్తగూడెం సెప్టెంబర్ న్యూస్):పట్టణంలోని పాత కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన సదుపాయాలు, ఆధార్ సేవల నిర్వహణకు ఏర్పాటు చేసిన మౌలిక వసతులు, సాంకేతిక పరికరాలు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, రోజువారీగా ఎంతమందికి సేవలు అందించగల సామర్థ్యం ఉంది, ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఆధార్ సేవా కేంద్రం ద్వారా ప్రజలకు కొత్తగా ఆధార్ నమోదు చేయడం, ఆధార్‌లోని వివరాల సవరణ, చిరునామా మార్పు, మొబైల్ నంబర్ అనుసంధానం తదితర ఆధార్ సంబంధిత సేవలను అందించనున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా రోజుకు సుమారు 300 నుంచి 400 మంది వరకు ప్రజలకు ఆధార్ సేవలు అందించే సామర్థ్యం ఉందని తెలిపారు. దీంతో కొత్తగూడెం పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఆధార్ సేవలు పొందేందుకు ప్రజలకు ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయం కూడా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు ముందుగానే ఆన్‌లైన్‌లో అపాయింట్‌మెంట్ తీసుకుని నిర్ణీత సమయంలో ఆధార్ సేవా కేంద్రానికి రావడం ద్వారా తమ సమయాన్ని ఆదా చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్ వెబ్‌సైట్‌ను ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఆధార్ ప్రస్తుతం ప్రతి ఒక్కరికీ అత్యంత ముఖ్యమైన గుర్తింపు పత్రంగా మారిందని, అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్ తదితర అవసరాలకు ఆధార్ అవసరమవుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆధార్ సేవలు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. కొత్తగూడెంలో నూతన ఆధార్ సేవా కేంద్రం అందుబాటులోకి రావడం ద్వారా జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఆధార్ సేవల కోసం జిల్లా ప్రజలు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కొత్తగూడెంలోనే సేవలు పొందే అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు . గతంలో ఆధార్‌కు సంబంధించిన వివిధ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లడం వల్ల ప్రజలకు ప్రయాణ సమయం, ఖర్చులు పెరిగేవని, ప్రస్తుతం స్థానికంగానే ఆధార్ సేవలు అందుబాటులోకి రావడంతో ఆ ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. ఆధార్‌కు సంబంధించిన సేవల కోసం ప్రజలు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలను క్రమబద్ధంగా, పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందస్తు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలు ఎక్కువ సమయం వేచి ఉండకుండా చూడాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నారులతో వచ్చే తల్లిదండ్రులు తదితరులకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. ఆధార్ సేవల కోసం వచ్చే ప్రజలకు అవసరమైన పత్రాలు, సేవల విధానం తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా అధికారిక ఆధార్ సేవా కేంద్రం ద్వారా సేవలను పొందాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర యు ఐ డి ఏ ఐ రీజినల్ కార్యాలయం, హైదరాబాద్ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర, బీఎల్ ఎస్ ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ . రీజినల్ మేనేజర్ శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం ఆధార్ సేవా కేంద్రం ఆపరేషనల్ మేనేజర్ వంశీ, కొత్తగూడెం తహసీల్దార్ పుల్లయ్య, ఈ -డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు , టీఎస్టీఎస్ జిల్లా మేనేజర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని చుంచుపల్లిలో ఏర్పాటు చేసే చర్యలు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ అంకిత్**
**లక్ష్మీదేవిపల్లిలోని కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన**



**భద్రాద్రి కొత్తగూడెం :** చుంచుపల్లిలో విజయ డెయిరీ కోసం ఇప్పటికే స్థలం కేటాయించినందున, ఆ స్థలంలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు లక్ష్మీదేవిపల్లిలోని ప్రస్తుత విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఉన్న స్థలాన్ని అందుబాటులోకి తీసుకురావాల్సి ఉన్నందున, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రాన్ని గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, కేంద్రాన్ని చుంచుపల్లికి మార్చే అంశంపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ప్రతిరోజూ జరుగుతున్న పాల సేకరణ, శీతలీకరణ ప్రక్రియ, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, పరికరాల పనితీరు తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం పరిధిలో సుమారు 30 గ్రామాలకు చెందిన 400 మంది రైతులు పాల సేకరణకు అనుసంధానమై ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 500 లీటర్ల వరకు పాలు సేకరిస్తుండగా, పాల ఉత్పత్తి అధికంగా ఉండే సీజన్‌లో రోజువారీ సేకరణ సుమారు 4,000 లీటర్ల వరకు పెరుగుతుందని వివరించారు. ఉదయం, సాయంత్రం నిర్ణీత సమయాల్లో పాలను సేకరించి ఖమ్మం డెయిరీకి తరలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ కేంద్రంలోని కూలింగ్ ట్యాంక్, స్టోరేజ్ వ్యవస్థ, కంప్రెసర్ తదితర పరికరాలను పరిశీలించారు. ప్రస్తుత భవనం, పరికరాల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అంశంపై అధికారులతో చర్చించారు. చుంచుపల్లిలో విజయ మినీ పాల శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే స్థలాన్ని గుర్తించి, విజయ డెయిరీ అధికారులకు సూచించినందున, కేంద్రం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. రైతులకు సౌకర్యవంతంగా ఉండే విధంగా కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పాల సేకరణ మరియు శీతలీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## తెలంగాణ సాధన ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ పాత్ర కీలకం

**నకిలీ జేఏసీల పట్ల అప్రమత్తంగా ఉండాలి: చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం**



**హైదరాబాద్ :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రైస్తవుల పక్షాన నిలిచి పోరాడిన ఏకైక సంస్థ 'తెలంగాణ క్రిస్టియన్ జేఏసీ' మాత్రమేనని ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ జిలుకర రవికుమార్ స్పష్టం చేశారు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అప్పటి ప్రధాన జేఏసీ నేతలు ప్రొఫెసర్ కోదండరాం, శ్రీనివాస్ గౌడ్, దేవి వరప్రసాద్, అద్దంకి దయాకర్, మల్లెపల్లి లక్ష్మయ్య, స్వామి గౌడ్ తదితరులతో కలిసి క్రిస్టియన్ జేఏసీ చురుకైన పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి పది జిల్లాల్లో అనేక బహిరంగ సభలు, రాస్తారోకోలు, ధూంధాం వంటి ఉద్యమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఆవిర్భావం వరకు నిరంతరం పోరాడామని తెలిపారు. అయితే, ఉద్యమ చరిత్ర లేని కొందరు వ్యక్తులు ప్రస్తుతం కొత్తగా 'తెలంగాణ జేఏసీ' పేరిట తెరపైకి వస్తున్నారని, సమాజం వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. నాటి ఉద్యమంలో క్రిస్టియన్ల తరఫున నిలిచింది తమ సంస్థ ఒక్కటేనని స్పష్టం చేశారు. ఈ ఉద్యమంలో క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ దాసరి శ్యామ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల సారయ్య, చిలుకూరి రత్నరాజ్, ఖమ్మం ప్రసాద్, స్టీఫెన్, లుదియా పద్మతో పాటు కరీంనగర్ జిల్లా చైర్మన్ డి. జాన్, జాషువా, బి.ఎ. పాల్, ఉదయ్ కుమార్, సామ్యూల్ రాజ్, బాబన్న, జోసెఫ్ అబ్రహం, శైలేష్, జ్ఞానేందర్, రమేష్, ముప్పిడి వెంకటేష్, జి. భాను, విశాల్ కుమార్, సురేందర్, బాలరాజ్, నోవా, తదితరులు పాల్గొని ఉద్యమాన్ని ముందుండి నడిపించారని ఆయన పేర్కొన్నారు

## జాతీయ లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత**



**మహబూబ్ నగర్ :** సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు, బాధితులు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో జిల్లా న్యాయ సేవ సమితి కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి ఇందిర తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ లోక్ అదాలత్ గురించి పలు విషయాలు వెల్లడించారు. ఈ సంవత్సరంలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాల త్ ను మహబూబ్నగర్ జిల్లా కోర్టు దేవరకద్ర కోర్టు జడ్చర్ల కోర్టు కలుపుకొని ఏడు బెంచీలు సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేశామన్నారు ఈ ఏడాది ఈ జాతీయాలోక్ ఆధాలత్ మూడవదని ఈ లోక్ అదాలత్ లో 4000 కేసులను గుర్తించామని ఇందులో ఇప్పటికే 200 కేసులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించబడ్డాయని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోదగ్గ అన్ని సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు, యాక్సిడెంట్ కేసులు ఇన్సూరెన్స్ కేసులు బ్యాంకులకు సంబంధించిన ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. రాజీమార్గమే రాజ్య మార్గముగా ఈ జాతీయలో లోక్ ఆధాలత్ ను శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ లోక ఆధాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకుంటే కోర్టు ఫీజులు తిరిగి వాళ్లకి వాపస్ ఇవ్వబడతాయని అన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆది భూమి చారిటబుల్ ట్రస్ట్ ఫిర్యాదు మేరకు వనపర్తి జిల్లాకు చెందిన 12 మంది వెట్టి చాకిరి పని చేస్తున్న గిరిజనులను మా ప్రత్యేక టీం రక్షించడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి ఎన్ ప్రేమలత గా తెలిపారు.

## కొత్తగూడెం బస్టాండ్ ఏరియాలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.





**భద్రాది కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో గురువారం సాయంత్రం కొత్తగూడెం సీఐ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులను ఆపి వాహనాల పత్రాలను పరిశీలించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సీఐ వాహనదారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని సీఐ అండ్ ఎస్సై పోలీస్ బృందం కోరారు.